# తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయం బిఆర్ఎస్ కార్యాలయమా

చైర్మన్ బాధ్యతల స్వీకారంలో ఆర్భాటంతో తీవ్ర విమర్శలు.

పత్రికల విషయం లో చిన్న పెద్ద వివక్ష :

**పద్మక్రాంతి మార్చి0 1 (తిరుమలగిరి):** తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్‌గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సంకేపల్లి రఘునందన్ రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పట్టణంలో భారీ బైక్, కారు ర్యాలీలు నిర్వహించటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రధాన వీధుల గుండా పార్టీ శ్రేణులతో కలిసి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న నాయకులు వేద పండితుల మధ్య శాస్త్రోక్తంగా చైర్మన్ కుర్చీలో కూర్చోబెట్టడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మాజీ మంత్రి, గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా గాదరి కిషోర్ కుమార్, నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే ఎన్. భాస్కరరావు, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. అయితే, ఈ కార్యక్రమం అధికారిక మున్సిపల్ కార్యాలయంలోనే నిర్వహించడం వివాదాస్పదమైంది. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో మున్సిపాలిటీ కార్యాలయాన్ని నింపివేయడం పై ప్రతిపక్ష,





ఇతర నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. "ప్రభుత్వ కార్యాలయం ఒక రాజకీయ పార్టీ కార్యాలయమా?" అని ప్రశ్నిస్తున్నారు. ప్రతిపక్ష వర్గాల ఆరోపణల ప్రకారం, అధికార హోదాలో లేని నాయకులు మున్సిపల్ కార్యాలయంలో ఆర్భాట కార్యక్రమాలు నిర్వహించడం ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధమని విమర్శించారు. అధికార దుర్వినియోగానికి ఇది నిదర్శనమని, ఇటువంటి వేడుకలు పార్టీ కార్యాలయాల్లో లేదా ప్రైవేట్ వేదికల్లో జరపాల్సిందని సూచించారు. ప్రభుత్వ



భవనాల్లో రాజకీయ ప్రదర్శనలు నిర్వహించడం బాధ్యతారాహిత్యంగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఇక పత్రికల విషయంలో కూడా వివక్ష చూపించారని పాత్రికేయులు అసహనం వ్యక్తం చేశారు. పెద్ద,చిన్న పత్రికలని వివక్ష చూపడం బిఆర్ఎస్ నాయకులకు తగదని మండిపడ్డారు. మీడియాపై వివక్ష చూపడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హెచ్చరించారు. మొత్తంగా, చైర్మన్ బాధ్యతల స్వీకారం వేడుక రాజకీయ ఉత్సవంగా మారగా, మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం గులాబీ పార్టీ కార్యకర్తలతో కళకళలాడటం పట్టణంలో చర్చనీయాంశమైంది. అధికార–ప్రతిపక్షాల మధ్య వాగ్వాదాలకు ఈ ఘటన కారణమవుతుందా అనే ఆసక్తి నెలకొంది.

## మాంబోజిపల్లి సంతలో ఐదు తులాల బంగారు నగల చోరీ

–రూ.8లక్షల విలువ గల నగలు అపహరణ



**మెదక్. 01 (పద్మక్రాంతి)** మాంబోజీ పల్లి సంతలో 5తులాల బంగారు ఆభరణాలు చోరి అయిన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన కొల్చారంకు చెందిన చింతలగారి శ్రావణి ప్రవీణ్ భార్య భర్తలు మెదక్ వెళ్లి తిరిగి ప్రయాణం లో సంతలో కూరగాయలు తీసుకోవడానికి వెళ్ళారు. తమ వద్ద ఉన్న హాండ్ బ్యాగులో ఉన్న రూ.8లక్షల విలువ గల 5తులాల బంగారు నగలు నెక్లెస్ 2.5, నల్లపూసలు 2తులలు,మాటిలు,చెవి కమ్మలు అర తులం చోరి జరిగాయి . బాధితులు కొద్దిసేపటి కి హ్యాండ్ బ్యాగ్ చూడగా కనిపించకుండా పోవడంతో కంగుతిన్న బాధితులు మెదక్ లో రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై లింగం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బోడుప్పల్‌లో 'ప్యాడిల్ టేల్స్' స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభోత్సవం

ముఖ్య అతిథులుగా పాల్గొన్న సింగిరెడ్డి పద్మా రెడ్డి, తుంగతుర్తి రవి





**బోడుప్పల్, మార్చి 01 (పద్మక్రాంతి):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని భీమ్ రెడ్డి నగర్, ఫిష్ బిల్డింగ్ గ్రౌండ్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'ప్యాడిల్ టేల్స్' స్పోర్ట్స్ అకాడమీ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని అకాడమీ ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ అకాడమీలో పికిల్‌బాల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్ నెట్స్ సౌకర్యాలను క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. బోడుప్పల్ పీర్జాదిగూడ పరిధిలోని యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రాజేష్, రోహన్ రెడ్డి అకాడమీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి చిత్తరంజన్ రెడ్డి భారీ విరాళం

5 లక్షల రూపాయల చెక్కుని ఆలయ చైర్మన్ చంద్రయ్య గౌడు కు అందజేత

శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్ష



**మేడిపల్లి, మార్చ్ 01, (పద్మక్రాంతి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మెడిపెల్లి 9వ డివిజన్లో గల శ్రీ శ్రీ శ్రీ సీతా రామచంద్ర స్వామి నూతన దేవాలయ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఉపాధ్యక్షుడు మద్దూరి చిత్తరంజన్ రెడ్డి 5,00,000/- రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఆ చెక్కును ఆలయ చైర్మన్ చంద్రయ్య గౌడ్ కు అందించారు. ఈ సందర్భంగా చిత్తరంజన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందని, ధనవంతు బాధ్యతగా రాముల వారి ఆలయ నిర్మాణానికి ఉడత భక్తిగా ధనవంతు సహాయం చేశానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆలయ చైర్మన్ చంద్రయ్య గౌడ్ చిత్తరజన్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నమిలికొండ అనిల్ రెడ్డి, నరహరి రెడ్డి, వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## "భక్తిశ్రద్ధలతో మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం స్వామివారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నేతలు"



**పటాన్ చేరు,మార్చ్ 1,(పద్మక్రాంతి):** పటాన్చెరు మండల పరిధిలోని ముత్తంగి డివిజన్, ఘనాపూర్ గ్రామంలో శ్రీ బ్రహ్మారాంబ మల్లికార్జున స్వామివారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఘనాపూర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి,పటాన్‌చెరు మండల ఇంచార్జ్, మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ హాజరయ్యారు. వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, మోట శ్రీకాంత్ యాదవ్, ఘనాపూర్ మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాశీ రెడ్డి సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కృష్ణ కాంత్, ఇతర నాయకులు రాఘవేంద్ర గౌడ్, దేవరాజ్ గౌడ్ గ్రామ పెద్దలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యను అభ్యసించినప్పుడే ఉన్నతమైన జీవితం





బోడుప్పల్లో 367వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల

ప్రభుత్వాలు విద్యావ్యవస్థను మరింత అభివృద్ధి చేయాలి

మాదిగల వర్గీకరణ అమరులకు నివాళులు

అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య

**బోడుప్పల్, మార్చి 01, (పద్మక్రాంతి):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 367వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం మాదిగ వర్గీకరణలో అమరులైన ఎమ్మార్పీఎస్ నాయకులకు అంబేద్కర్ ఆశయ సాధన సంఘం తరఫున నివాళులర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధికంగా యువత గల దేశం మన భారతదేశం. కాబట్టి యువత మెరుగైన విద్యను అభ్యసించినప్పుడే ఆయా రంగాలలో విజయం సాధిస్తారు. నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థను కోసం మెరుగైన వసతులు కల్పించినప్పుడు, దళిత బహుజన, గిరిజన, విద్యార్థులు ఉన్నతమైన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, విదేశాలలో విద్యావ్యవస్థ ఆదర్శంగా తీసుకుని భారత దేశంలో విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, గరుగుల యాకయ్య, వై శ్రీనివాస్, జి వెంకటేష్ ,గరుగుల స్వర్ణ రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కిస్మత్‌పూర్ 122 డివిజన్ లో విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరం

ఈశిభీరానికి ప్రజల నుంచి విశేష స్పందన

వందల సంఖ్యలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న స్థానికులు



**పద్మక్రాంతి మార్చి 01, (రాజేంద్రనగర్ ప్రతినిధి):** కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం జిహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మత్‌పూర్ 122 డివిజన్ లో కాళీమందిర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈశిభీరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వందల సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. నీరుడు శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో యోగక్షేమం వహామ్యహం చారిటబుల్ ట్రస్ట్ సాదూరం కంటి ఆసుపత్రి సారథ్యంలో సాగిన ఈఉచిత కంటి శిబీరానికి ముఖ్య అతిథులుగా



చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు మహాలింగం, భీమార్జున్ రెడ్డి, మాజీ పిఏసీఎస్ చైర్మన్ రాందాసు ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పవన్ సాయి లు హాజరైయ్యారు. కంటి శుక్లాలతో బాధపడుతున్న నిరుపేదలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కిస్మత్‌పూర్ డివిజన్ లో నిర్వహించిన కంటి వైద్య శిబిరం ఘనంగా విజయవంతమైందని కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్ ముదిరాజ్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచే స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై పేర్ల నమోదు చేసుకుని కంటి పరీక్షలు చేయించుకున్నారని ఆయన తెలిపారు. ఈ శిబిరాన్ని యోగక్షేమం వహామ్యహం చారిటబుల్ ట్రస్ట్ మరియు సాదూరం కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. నిపుణులైన కంటి వైద్యులు శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించి, కంటి శుక్లాల సమస్య ఉన్న వారిని గుర్తించారని తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 356 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, అందులో 200 మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే 30 మందికి కంటి శుక్లాల (కాటరాక్ట్) ఆపరేషన్ కాగా 10 మందిని సాదూరం కంటి ఆసుపత్రికి తరలించినట్లు ఆయన వివరించారు. పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరమైన రోగులకు డాక్టర్ల సూచన మేరకు రేపు మార్చి 02వ తేదీన కంటి శుక్లాల ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆపరేషన్‌తో పాటు అవసరమైన మందులు కూడా ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. జనరల్ వైద్య బృందం ద్వారా ఇతర ఆరోగ్య సమస్యలపై కూడా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారని చెప్పారు. కంటి పరీక్షలు చేసిన ప్రతి ఒక్కరికీ అవసరమైన చోట కంటి అద్దాలు కూడా అందించనున్నట్లు తెలిపారు. ప్రజల సహకారం, భాగస్వామ్యంతోనే ఇటువంటి సేవా కార్యక్రమాలు సార్థకమవుతాయని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్యం కోసం మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపడతామని ఆయన భరోసా ఇచ్చారు. కంటి శుక్లాలు తదితర కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని వైద్య సేవలు పొందాలని ఆయన ప్రజలను ఆకర్షణీయంగా కోరారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి సహకరించిన వైద్య బృందానికి, స్వచ్ఛంద సేవకులకు, అలాగే అధిక సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని ఘన విజయంగా మలిచిన ప్రజలకు నీరుడు శేఖర్ ముదిరాజ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, ఎంఈవోకి, పాఠశాల ప్రిన్సిపాల్ కి, మున్సిపల్ అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. యోగక్షేమం వహామ్యహం ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ క్రిష్ణమూర్తిబృందానికి, సాదూరం కంటి ఆసుపత్రి సీఈవో అబ్రహర్ కి, వారి వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రవీణ్ గౌడ్, అభినయ్ గౌడ్, టి. నర్సింగ్ రావు గౌడ్, టి. గోపి గౌడ్, వై. సాయి కుమార్ యాదవ్, నిరుడు కిరణ్, గణేశ్ గౌడ్, సాయి రెడ్డి, ప్రేమ్ కుమార్, ఈగ లక్ష్మణ్, సందీప్ యాదవ్, గంగని అరుణ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి మహిళా మృతి.



**తలకొండపల్లి, మార్చి 01,(పద్మక్రాంతి):** తలకొండపల్లి మండల పరిధిలోని మహిళా బావిలో పడి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. తలకొండపల్లి ఎస్ఐ కె. శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం... హర్యా నాయక్ తాండకు చెందిన ఇస్లావత్ లలిత(34) కి జాన్య తో 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి సంతానం కలగలేదు. లలిత కి గత కొన్ని సంవత్సరాలు నుంచి ఆరోగ్యం బాగాలేక కళ్ళు సరిగ్గా కనబడకపోయేది. అప్పుడప్పుడు భార్య భర్తలు ఇద్దరూ గొడవ పడుతుండేవారు. అని తెలిపారు. గత మూడు రోజుల క్రితం హాస్పిటల్ కి వెళుతున్నాను అని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. దాంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల మొత్తం వెతికిన ఆచూకీ లభించలేదు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో వెతుకుతుండగా జగతయ్య పొలం నందు గల బావిలో లలిత శవంగా తెలిందాన్నారు. మృతురాలి తల్లి బిచాని యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక అందజేత,



**తలకొండపల్లి, మార్చి 01, (పద్మక్రాంతి):** మండల పరిధిలోనీ దేవుని పడకల్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అవేర్ సమస్త చైర్మన్ మాధవజీని వరుణ్ ని కలవడం జరిగింది. వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్ ఉప సర్పంచ్ అంబటి వెంకటేష్ మాజీ ఎంపిటిసి కాడమౌని రవి వార్డ్ మెంబర్స్ స్వామి గౌడ్ పులిజాల యాదయ్య గౌడ్ అంబటి వెంకటేష్ పాల్గొనడం తదితరులు జరిగింది.

